జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 24, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

# శంషాబాద్ లో దారుణం

- మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం
- వరుసకు అన్నే బాలికపై అఘాయిత్యం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు
- పరారీలో నిందితుడు నవీన్




వివరాలు 2లో..

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది



- మంచి డాక్టర్లుగా ఎదిగి నిరుపేదలకు వైద్యం అందించాలి
- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి): వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని మంచి డాక్టర్లుగా ఎదిగి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్, పట్నం మహేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో గురువారం నుంచి మూడు రోజులపాటు కొనసాగనున్న అధ్యాయ వేడుకలను ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్య వృత్తి ఎంత పవిత్రమైనదని అన్నారు. డాక్టర్లు పేద ప్రజలకు మెరుగైన 4లో..

## ప్రపంచంలోనే అతి పొడవైన భారత్ మహా ఎలక్ట్రిక్ వాహనాల ర్యాలీ

- ఈవి లకు అపారమైన గౌరవాన్ని సంపాదించింది శ్రీనివాస్ కుమార్

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలోనే అతి పొడవైన ఈవి ర్యాలీ అయిన ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్ అసోసియేషన్స్ యొక్క భారత్ మహా ఎలక్ట్రిక్ వెహికల్స్ ర్యాలీ గురువారం హైదరాబాద్ చేరుకుంది, 45 రోజుల్లో భారతదేశం అంతటా 10,000 కి.మీ ప్రయాణించిన తర్వాత ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ర్యాలీ ఇప్పుడు మరో 15,000 కి.మీ ప్రయాణించి 55 రోజుల తర్వాత న్యూఢిల్లీలో ముగుస్తుంది. హైటెక్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో 6లో..




## బైకును ఢీకొన్న ట్రాక్టర్.. మృత్యు ఒడిలోకి పిల్లలు

- తమ్మలోనిగూడ గేటు వద్ద రోడ్డు ప్రమాద ఘటన
- ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం.. ఇద్దరు పిల్లలు మృతి
- పిల్లల మృతితో మిన్నంటిన తల్లి ఆర్తనాదాలు



4లో..

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## - బీసీ ఐక్యవేదిక తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీల హక్కు అయినా రిజర్వేషన్ల సాధన పై చేస్తున్న ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని ఎంతటి వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉంటామని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అక్రమ అరెస్టులపై బేరి రామచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చట్టం చేస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపకుండా అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వాలు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ నాయకులను కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం అడ్డుకునే కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఎవరైనా అడ్డుపడాలని చూస్తే బీసీల ఓట్లతో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్లపై ప్రధాని మోదీ స్పందించాలని, తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ చట్టం అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు పై రాజభవన్ ముట్టడినీ పోలీసులు అడ్డుకొనీ చందానగర్ పోలీస్ స్టేషన్ కు అక్రమంగా తరలించిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్,సిపిఎం పార్టీ శేరిలింగంపల్లి సభ్యులు కొంగరి కృష్ణ ముదిరాజ్ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.

# మియాపూర్ పోలీసులచే విద్యుత్ వైర్ దొంగతనం నేరస్థుల అరెస్టు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తీవ్రంగా కృషి చేసి నిర్మాణంలో ఉన్న భవనాల నుండి విద్యుత్ వైర్లను దొంగిలించిన నేరస్థులను పట్టుకున్నారు. అరెస్టు చేయబడిన నిందితుల వివరాలు.. 1: కంచర్ల దిలీప్ కుమార్, వయస్సు 35 సంవత్సరాలు, ఓక్లహోమా: క్యాబ్ డ్రైవర్, సూరారామ్ నివాసి, జీడిమెట్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ. 2: నిషాల్ కారెల్కర్, వయస్సు 28 సంవత్సరాలు, ఓక్లహోమా: క్యాబ్ డ్రైవర్, ఓక్లహోమా: ప్రేమ్‌నగర్ నివాసి, హాఫీజ్‌పేట, మియాపూర్, రంగారెడ్డి, తెలంగాణ. 18.10.2025న ఒక పిటిషనర్ నుండి ఫిర్యాదు అందింది, అతను మియాపూర్‌లోని నాగార్జున ఎన్‌క్లేవ్‌లో ఒక భవనాన్ని నిర్మిస్తున్నానని, అక్కడ గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు గదులలో విద్యుత్ వైర్ కట్టలను ఉంచాడని పేర్కొన్నాడు. మునుపటి రోజు గదులను తాళం వేసి రోజుల పని పూర్తయిన తర్వాత. తెల్లవారుజామున ఫిర్యాదుదారు యొక్క వాచ్‌మెన్ తెలియని నేరస్థులు గదుల తాళాలను పగలగొట్టి (25) విద్యుత్ వైర్ కట్టలను దొంగిలించారని గమనించాడు. నిందితుడు కంచర్ల దిలీప్ కుమార్ బీహార్ రాష్ట్రానికి చెందినవాడు. అతను ప్రస్తుతం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జీడిమెట్లలోని సూరారంలో నివసిస్తున్నాడు మరియు నిషాల్ కరేల్కర్ మియాపూర్‌లోని హాఫీజ్‌పేట్‌లో నివసిస్తున్నాడు. వారిద్దరూ గతంలో మియాపూర్ మరియు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి నేరాలకు పాల్పడ్డారు. సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో, నిందితులు దిలీప్ మరియు నిషాల్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు చుట్టుపక్కల నిర్మాణంలో ఉన్న భవనాల నుండి విద్యుత్ వైర్ కట్టలను దొంగిలించడానికి ప్రణాళిక వేశారు. వారి కార్యనిర్వహణ పద్ధతిలో భాగంగా, నిందితులు మోటార్ బైక్ లేదా అద్దెకు తీసుకున్న కారులో వివిధ ప్రాంతాలను వెతుకుతూ, ప్రత్యేకంగా నిర్మాణంలో ఉన్న ప్రదేశాలలో భద్రత లేకుండా కనిపించే వాటి కోసం వెతుకుతారు. తగిన లక్ష్యాన్ని గుర్తించిన తర్వాత, వారు ప్రాంగణంలోకి చొరబడతారు, సాధారణంగా ఇనుప రాడ్‌తో ఆయుధాలు ధరించి, తాళాలు పగలగొట్టి, తాళం వేసిన గదులు లేదా నిల్వ ప్రాంతాలకు ప్రవేశించడానికి దీనిని ఉపయోగిస్తారు. లోపలికి ప్రవేశించిన తర్వాత, నిందితులు విలువైన విద్యుత్ వైర్ కట్టలను దొంగిలించి, ఆపై మదీనాగూడ, సెక్‌బాద్‌లోని స్క్రాప్ దుకాణాలలో దొంగిలించబడిన ఆస్తిని విక్రయించేవారు, తద్వారా దొంగిలించబడిన వస్తువులను నగదుగా మార్చేవారు. ఈ నిందితులు 2021 సంవత్సరం నుండి ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి అనేక దొంగతన కేసులలో పాల్గొన్నారని పోలీసు దర్యాప్తులో తేలింది. నిందితులు గతంలో మియాపూర్, గచ్చిబౌలి పరిమితుల్లో (8) నేరాలకు పాల్పడ్డారు, ఇప్పుడు నిందితులు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (3) నేరాలకు పాల్పడ్డారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు: 1. మారుతి స్విఫ్ట్ కారు 2. బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్. 3. (81) ఫినోలెక్స్ ఎలక్ట్రికల్ వైర్ బండిల్స్ ఈ కేసును మియాపూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బంది విజయవ ంతంగా గుర్తించారు, నిందితులను అరెస్టు చేశారు, రితిరాజ్, ఐపీఎస్, మాదాపూర్ డిసిపి, ఉదయ్ రెడ్డి, మాదాపూర్ జోన్, సైబరాబాద్, మియాపూర్ డివిజన్ ఏసీపి, సి. హెచ్. వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో. మియాపూర్ పోలీస్ సిబ్బంది పి . శివ ప్రసాద్ ఎస్ హెచ్ ఓ, జి. రమేష్ నాయుడు డిఐ, బి. నర్సింహ రెడ్డి డి. ఎస్. ఐ, హెచ్ సి లు. ఎన్. ప్రేమ్ కుమార్, సి హెచ్. యాదయ్య, డి. చంద్ర శేఖర్, పోలీసులు ఏ. సుభాష్ చంద్ర బోస్, ఎన్. పూర్ణ చం దర్, ఈ. మల్లికార్జున్ లకు మంచి పని చేసినందుకు తగిన రివార్డులు అందజే యబ డతాయి. అదేవిధంగా పోలీసుల సలహా భవనంలోని నిల్వ గదుల వద్ద సీసీటీవీ నిఘా మోషన్ యాక్టివేటెడ్ కెమెరాలు %డ% లైట్లను ఏర్పాటు చేయాలని, భద్రతా సిబ్బందిని నియమించడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాట్లు చేయాలని బిల్డర్లకు పోలీసులు సూచించారు.

# శంషాబాద్ లో దారుణం

## - మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం
## - వరుసకు అన్నే బాలికపై అఘాయిత్యం
## - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
## - పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు
## - పరారీలో నిందితుడు నవీన్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)** ఓ మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ గ్రామానికి చెందిన నవీన్ 18వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పిల్లోనిగూడ గ్రామానికి వచ్చాడు. అయితే నవీన్ కు వరుసకు చెల్లెలు అయిన 14 ఏళ్ల బాలిక ఇంట్లో ఒంటరిగా ఉంది. తాగడానికి నీళ్లు కావాలని అతడు అడిగి తెప్పించుకున్నాడు. నీళ్ళు తాగిన కొద్దిసేపటి ఇంట్లో ఎవరులేరని తెలుసుకున్న నవీన్ (25) ఇంటి తలుపులకు గడియ వేసిన యువకుడు బాలిక నోరు ముసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం యువకుడు బైకుపై పారిపోతుండగా బాలిక ఇంట్లో నుంచి బయటికి వచ్చి కేకలు వేసింది. స్థానికులు నిందితుడు నవీన్ ను అడ్డుకునే యత్నం చేయగా వారిని తోసేసి అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారానికి పాల్పడ్డ యువకుడు పరారీలో ఉన్నడని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



# సూక్ష్మ పోషకాలే సంరక్షక ఆహారాలు

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత
## - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంప్రదాయ పోషకాహార మేళా





**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** సూక్ష్మ పోషకాలే సంరక్షక ఆహారాలు అని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అన్నారు. గురువారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్రం భౌతిక శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సంప్రదాయ పోషకాహార మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ... సంప్రదాయ భారతీయ ఆహార పద్ధతులు ఆరోగ్యానికి ఎంతో గాను దోహదపడతాయని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో సైన్స్ సాంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ వంటకాలను ప్రదర్శించి వాటి తయారీ విధానం పోషక విలువలు ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మిల్లెట్లు పప్పులు ఆకుకూరలు ధాన్యాలు వంటి ఆంరోగ్యకరమైన పదార్థాలతో తయారుచేసిన వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విద్యార్థులు సృజనాత్మకతను ఆహార ప్రదర్శనలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎన్ విజయలక్ష్మి జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్ తులసి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు 2వ సారి కాలినడకన బయలుదేరిన అయ్యప్ప భక్తుడు బాలానగర్ వినోద్ స్వామి



**బాలానగర్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని కేరళలోని శబరిమల యాత్రకి కాలినడక బయలుదేరారు ఓ భక్తుడు. 9వ సారి అయ్యప్ప మాల వేసుకుని సందర్భంగా 2వ సారి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన వినోద్ స్వామి, శ్రీధర్మశాస్త్ర సంస్థ గడ్డం వెంకటేష్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో బాలానగర్ హెచ్ ఏ ఎల్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోత్సవాల నిర్వహించి స్వామీ ఇరుముడి కట్టారు. అనంతరం బాలానగర్ ఈ సేవ అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ నిర్వహించి గురువారం ఉదయం శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర ప్రారంభించారు. సందర్భంగా వినోద్ స్వామి మాట్లాడుతూ సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్ర 38 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. రోజుకు 30 నుంచి 35 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలిజాల యాదగిరి గురుస్వామి, మురళీధరన్ గురుస్వామి, ఆర్ కే రాజు గురు స్వామి, సుధీర్ శర్మ, బండారి నవీన్ గౌడ్, శ్రవణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళా అదృశ్యం

**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** మతిస్థిమితం లేని ఓ మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామానికి చెందిన జరీనా(38)కు మతిస్థిమితం సరిగ్గా లేదు. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. నాలుగు రోజులుగా వెతికిన ప్రయోజనం లేకపోవడంతో సోదరుడు గురువారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్లపై వెక్కిలి చేష్టలతో ఇబ్బందులకు గురి చేస్తున్న మహిళలను అరెస్టు చేసిన పోలీసులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పోలీసులు ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పుల్లా రెడ్డి స్వీట్స్ షాప్ నందు కొందరు మహిళలు దారిన పోయే ప్రజలకు తమ వెక్కిలి చేష్టలతో, సైగలతో ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్సై నరసింహ, పెట్రోలింగ్ సిబ్బంది తో కలిసి పుల్లా రెడ్డి స్వీట్ షాప్ దగ్గరికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పదిమంది మహిళలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి స్థానిక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కూకట్ పల్లి ముందర హాజరు పరిచారు. ఈ సందర్భంగా మంచి ప్రవర్తన నిమిత్తం బైండోవర్ చేయడం చేసినట్లు తెలిపారు. వీరిలో పదిమందిలో ప్రీవియస్ హిస్టరీ కలిగి ఉన్న ఇద్దరు మహిళలను ఏడు రోజుల నిమిత్తము జ్యూడిషల్ రిమాండ్ కు కు పంపించారు. ఎవరైనా మహిళలు ఇలాంటి నేరాలకు పాల్పడితే చట్టారీత్యా చర్య తీసుకుంటామని, అలాంటి చర్యలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## బీసీ జేఏసీ మండల కోశాధికారిగా శేఖర్ యాదవ్



**తలకొండపల్లి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తలకొం డపల్లి మండల కేంద్రానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్‌ని బీసీ జేఏసీ మండల కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ సమావేశంలో మండల బీసి జేఏసీ నూతన కమిటీని ఎనుకున్నారు. ఈ సమావేశంలో తలకొండపల్లి మండల బీసీ జేఏసీ మండల కోశాధికారిగా శేఖర్ యాదవ్‌ను ఎన్నుకున్నట్లు జేఏసీ తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో బీసీలకు న్యాయం జరిగేలా 42శాతం రిజర్వేషన్ సాధించేలా తగిన కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి మండల బిసి జేఏసీ కోశాధికారిగా నియమించిన మండల బీసీ జేఏసీ నాయకులకు సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన చేసి బోరు మోటార్ రిపేర్ చేయించిన గ్రామస్తులు



**తలకొండపల్లి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని హర్యానాయక్ తాండ ఒకటో వార్డులో బోరు మోటర్ ఇటీవల కాలిపోయింది. రిపేరు చేయించమని గ్రామ పంచాయతీ కార్యదర్శిని గత నెల రోజులుగా గ్రామస్తులు విన్నవించిన, రిపేర్ చేయకపోవడంతో పాటు పంచాయతీలో నిధులు లేవని ఆయన చెప్పారని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో గ్రామస్తులు కోర్ర కృష్ణ నాయక్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి గ్రామస్తులతో కలిసి బోరు మోటర్ రిపేరు కొరకు బిక్షాటన చేశారు. బిక్షాటన చేస్తే రూ, 1000 గ్రామస్తులు అందించగా, మోటర్ రిపేరుకు కొర్ర కృష్ణ నాయక్ తన సొంత నిధులు 4వేలు సమకూర్చి మోటర్ రిపేరు చేయించి, ప్రజల దాహార్తిని తీర్చి సమస్యను పరిష్కరించారు. మంచినీటి సమస్య కొరతను పరిష్కరించిన కోర్ర కృష్ణ నాయక్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ. సురేష్, కే. శంకర్, శ్రీను, ఈ. వెంకటేష్, రవి, భాస్కర్, శంకర్, శ్రీను, వినోద్, శివ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షకుల మీద అనేక దాడులు జరుగుతున్నా పట్టించుకోరా

**-గోరక్షక్ సోను సింగ్ పై దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-దాడి చేసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలి**

**-రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజేగా ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)** గో రక్షకుల మీద అనేక దాడులు జరుగుతున్న పట్టించుకోకపోవడం దారుణమని, గో రక్షక్ సోను సింగ్ పై దాడి అమానుషమని బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో గోరక్షకు సోనా సింగ్ పై దాడి ఘటనను ఖండిస్తూ గురువారం హైదరాబాదులోని డిజిపి ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి డిజిపి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం తరుణంలో గన్ పార్క్ వద్ద అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోరక్ష కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని చాలా బాధాకరం, మన దేశంలో గోవును పూజిస్తామని గోమాతలను రక్షించుకోవడానికి సనాతన ధర్మాన్ని నమ్ముకున్న లక్షలాది మంది భక్తులు గోరక్షకులు నిరంతరం ప్రయత్నం చేస్తారని అన్నారు. అలాంటి గోరక్షకుల మీద దాడులు జరగడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవులను తరలించే వారిని కాపాడుతున్నారని, గోరక్షకుల మీద అనేక దాడులు హింసలు జరుగుతున్నాయని ఓల్డ్ సిటీ నుంచి వచ్చిన ఇబ్రహీం అనే వ్యక్తి ప్రశాంతను కాల్చి చంపే ప్రయత్నం చేశారని గోవులం తరలిస్తున్న సమాచారాన్ని ఇస్తాను రమ్మని ఫోన్ చేసి సోను సింగ్ ను పిలిచి సోను సింగ్ పై కాల్పులు జరిపి పారిపోయిన ఇబ్రహీం అనే వ్యక్తి బహదూర్ పుర కు చెందిన వ్యక్తిగా తెలుస్తుందని, వెంటనే అతన్ని అదుపులోకి తీసుకోవాలని పోలీసులను కోరుతున్నామన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఎటువైపు ఆలోచిస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పురాతను కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# గోపాల్ నగర్ లో పార్కు, గుడి, బడి ఎందుకు కట్టించలేకపోయారు?

**ఎన్నికల వాగ్దానాలు మరిచి, కాలనీలో కబ్జాల సమస్యల పరిష్కరించని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, కెపిహెచ్బి కార్పొరేటర్ పనితీరుపై గాదె శివ చౌదరి ఫైర్**

**పార్కు స్థలాల కబ్జా విడిపించమని ఎందుకు అడగలేదు? ప్రశ్నించిన యువ నాయకుడు గాదె శివ చౌదరి**



**కూకట్‌పల్లి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** గోపాల్ నగర్ కాలనీలో గత ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురైన పార్కు స్థలాలను విడిపించాల్సిందిగా డిమాండ్ చేస్తూ, అసోసియేషన్ సభ్యులుగా ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు ఒక లేఖ ఇచ్చి ఉంటే బాగుండేదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యేను గోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు కలిసి తమ సమస్యలను పరిష్కరించమని కోరగా, దానికి ప్రతిస్పందనగా శివ చౌదరి ఈ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ప్రజలకు, అసోసియేషన్ సభ్యులకు ఇచ్చిన వాగ్దానాలను వారికి గుర్తు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులకు సూచించారు.

**వాగ్దానాలు గుర్తు చేయాలి...**

ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, కేవలం అసోసియేషన్ సభ్యులమని చెప్పుకోవటం వలన ఉపయోగమేముంది ? అని ఆయన ప్రశ్నించారు. గోపాల్ నగర్‌లో కనీసం ఒక గుడి, బడి, ఆట స్థలము, పార్కు కూడా లేని విషయం ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఉన్న సమస్యలను పరిష్కరించమని ఒత్తిడి చేయాల్సింది పోయి, మళ్ళీ ఇప్పుడు కొత్త సమస్యలు సృష్టించడం వలన ప్రయోజనం లేదన్నారు. గోపాల్ నగర్ కాలనీపై, ప్రజలపై ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు నిజంగా ప్రేమ ఉంటే, గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం, కబ్జా అయిన పార్కు స్థలాలను విడిపించి ప్రజలకు అందించడం ద్వారా హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ కోసం ఇచ్చిన హామీలను అమలు పరచమని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను అడగాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు హామీ విషయాలను గాలికి వదిలేసి, ఆ అంశాన్ని పక్కదారి పట్టించారని విమర్శించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దృష్టికి, గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలు, గోపాల్ నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన తప్పుడు వాగ్దానాలను తీసుకెళ్తామని, పరిష్కారం కోసం కృషి చేస్తామని శివ చౌదరి స్పష్టం చేశారు. తమ తప్పుడు వాగ్దానాలపై తాము పోరాటం చేస్తామని, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని గాదె శివ చౌదరి ఉద్ఘాటించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట అక్టోబర్ 23 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దమ్మగాళ్ల సాయిలు ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాణం ప్రేమ్ కుమార్ గౌడ్ దమ్మగాల సాయిలు కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు అందజేసి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో దశరథం పెబ్బే రాజు కొండేటి లక్ష్మయ్య శ్రీశైలం మహేందర్ కొండేటి మాధవులు సురేష్ పాల్గొన్నారు



# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

**- మంచి డాక్టర్లుగా ఎదిగి నిరుపేదలకు వైద్యం అందించాలి**
**- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**








**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని మంచి డాక్టర్లుగా ఎదిగి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్, పట్నం మహేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో గురువారం నుంచి మూడు రోజులపాటు కొనసాగనున్న అధ్యాయ వేడుకలను ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్య వృత్తి ఎంత పవిత్రమైనదని అన్నారు. డాక్టర్లు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలను త్వరలోనే డీమ్డ్ యూనివర్సిటీగా అందరి సహకారంతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల కంటే భిన్నంగా ఎక్కువ మంది నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో పేద ప్రజలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఉచిత వైద్య సేవలను పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ పీవీ సత్యనారాయణ, సూపర్డెంటెడ్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ జోయా రాణీ, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు స్నేహితుల మృతి





**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు స్నేహితులు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ స్టేజి వద్ద చోటుచేసుకుంది. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా యాలాల మండలం పగిడాల గ్రామానికి చెందిన సల్మాన్ (25) వడ్ల రవి (26) పరిగి గల ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ బంధువులను పరమార్శించి తిరిగి స్కూటీపై హైదరాబాద్ కు వెళ్తున్నారు. మార్గ మధ్యలో చేవెళ్ల మండలం మల్కాపూర్ స్టేజి వద్ద గుర్తు తెలియని వాహనం వీరు ప్రయాణిస్తున్న స్కూటీ %ు+07ష్%1252 ను ఢీ కోట్టింది. ఈ ప్రమాదం తెల్లవారుజామున 2 గంటల సమయం లో జరిగిందని ఈ ప్రమాదంలో తీవ్ర రక్త గాయాలైన సల్మాన్, వడ్ల రవి అక్కడికక్కడే మృ తి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో సీఐ భూపాల్ శ్రీధర్ ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. వీరిలో ఒకరు డ్రైవర్ గా మరొకరు ప్రైవేట్ ఉద్యోగం చేసున్నారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని స్కూటీని ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనాన్ని పోలీసులు తెలుసుకునే ప్రయత్నం చేపడుతున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# బైకును ఢీకొన్న ట్రాక్టర్.. మృత్యు ఒడిలోకి పిల్లలు

**తమ్మలోనిగూడ గేటు వద్ద రోడ్డు ప్రమాద ఘటన**
**ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం.. ఇద్దరు పిల్లలు మృతి**
**పిల్లల మృతితో మిన్నంటిన తల్లి ఆర్తనాదాలు**



**యాచారం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నిండు ప్రాణాలను బలిగొంటున్నాయి. రోడ్డు ప్రమాదంలో ఓవైపు పిల్లలు మృతి చెందగా తండ్రి గాయపడ్డాడు. పిల్లల మృతితో తల్లి ఆర్తనాదాలు మిన్నంటాయి. తమ్మలోనిగూడా గేటు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పిల్లలు మృత్యు ఒడిలోకి చేరారు. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు కడ్తాల్ మండలం, ముద్విన్ కు చెందిన తల్జాటి స్వామి (38) యూనికాన్ ద్విచక్ర వాహనం (టీఎస్ 06ఈఏ 0183) పై తన కుమారులు అభిరామ్, (8), సాత్విక్ రామ్ (5) హర్ధిక్ రామ్ (8)లతో కలసి యాచారం నుంచి మాల్ వైపు వెళుతున్నారు. అయితే మార్గం మధ్యలో తమ్మలోనిగూడా గేటు వద్దకు చేరుకోగానే అదే సమయంలో మాల్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ (టీఎస్ 07 యుకె 0794) నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతు ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో అభిరామ్, హార్దిక్ రామ్ లకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు. పిల్లల తండ్రి తల్జాటి స్వామి, సాత్విక్ రామ్ లకు బలమైన గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. గాయపడిన తల్జాటి స్వామి సోదరుడు హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి

**జిల్లా అదనపు కలెక్టర్ కు కాంగ్రెస్ నాయకుల వినతి**



**శామీర్ పేట్, అక్టోబర్ 23,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మండలలో వున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డిని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అధ్వర్యంలో అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, పార్టీ నాయకులు గడ్డం రమే ష్, జేర్రిపోతుల నర్సింలు , బస్వా రెడ్డి, కుడుముల వెంకటేష్ పాల్గొన్నారు.

# మహిళ సంఘాల విజ్ఞప్తి మేరకే బ్యాంకు సేవలు మార్చుతాం

**- మహిళ సంఘాల వారికి అన్ని విధాలుగా అండగా ఉంటాం**
**- యూనియన్ బ్యాంక్ ఎజీఎం, తలకొండపల్లి ఎపిఎం బి.రామస్వామి**



**తలకొండపల్లి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో బుధవారం మహిళా సంఘాల వారు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఎజీఎమ్,తలకొండపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్ మరియు మండల మహిళా సమాఖ్య తలకొండపల్లి ఏపిఎం బి.రామస్వామి,గ్రామ మాజీ సర్పంచ్ భక్కి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చంద్రధన గ్రామ మహిళా సంఘాల వారు ఈ సమావేశంలో వెల్జాల్ గ్రామంలో ఎస్బిఐలో ఉన్న తమ 51మహిళా సంఘాల ఎస్బిఐ వెల్జల్ బ్యాంకు లావాదేవీలను తలకొండపల్లి యూనియన్ బ్యాంకుకు మార్చాలని మహిళా సంఘాల వారు సమావేశంలో విన్నవించారు. చంద్రధన నుండి వెల్జాల్ గ్రామానికి మహిళా సంఘాల వారు వెళ్ళి రావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వారు తెలిపారు. అన్ని విధాలుగా తలకొండపల్లి సౌకర్యంగా ఉంటుందని తలకొండపల్లిలో ఉన్న యూనియన్ బ్యాంకుకు మహిళా సంఘం లావాదేవీల సేవలను మార్చాలని మహిళా సంఘం వారు కోరారు. వారి విజ్ఞప్తి మేరకు యూనియన్ బ్యాంకు ఏజీఎం,బ్యాంకు మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్లు సానుకూలంగా స్పందించి మహిళా సంఘం వారికి యూనియన్ బ్యాంకులో తమ లావాదేవీలు నిర్వహించుకునే విధంగా అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని మహిళా సంఘం వారికి హామీ ఇచ్చారు. యునియన్ బ్యాంకులో మహిళా సంఘం వారికి పీఎంజేబివై,పిఎం ఎస్బిఐ,పిఎంఏఏబివై వంటి తదితర ఇన్సూరెన్స్లు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ భక్కి కుమార్ మాట్లాడుతూ మహిళ సంఘం వారి కోరిక మేరకు వారి లావాదేవీలకు హామీ ఇచ్చి అన్నివిధాలా అనుకూలంగా యునియన్ బ్యాంకు సేవలు అందించడం పట్ల వారికి అభినందనలు తెలిపారు. అనంతరం యునియన్ బ్యాంకు ఎజీఎం మరియు తలకొండపల్లి ఎపీఎం బి.రామస్వామిలతో పాటు బ్యాంక్ ఆఫీసర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు బి.రాములు, సి.దీప,పి.శ్రీశైలం సి.రామయ్య,మండల సమైక్య అధ్యక్షులు కే.మల్లమ్మ మరియు గ్రామ సమైక్య సహకార సంఘం చిన్న సంఘాల లీడర్లు,సభ్యులు గ్రామస్థులు ఉన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు



**శామీర్ పేట్, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి)** శామీర్పేట్లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురు కుల మహిళా డిగ్రీ కళాశాలలో విజి లెన్స్ అవగాహనా వారోత్సవం సందర్భంగా గురువారం విజిలెన్స్ %-% మనందరి బాధ్యత అనే అంశంపై ఎలోక్యూషన్ పోటీ నిర్వహించారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ విభాగధిపతి ఉదయ్ కుమార్ రౌత్ విభాగాధిపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు విజిలెన్స్ ప్రాముఖ్యత వివరించారు. అనంతరం సత్యనారాయణ విద్యార్థుల్లో నైతిక విలువలు, నిజాయితీ, బాధ్యత గల పౌరులుగా అంశాల పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ విజిలెన్స్ అనేది ఒక ప్రభుత్వ విధానం మాత్రమే కాదని ప్రతి పౌరుడు బాధ్యతగా మెలిగి తన కర్తవ్యాన్ని గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన ,అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత సాంస్కృతిక విభాగ సభ్యురాలు అమ్తుల్, అధ్యాపకురాళ్లు పాల్గొన్నారు.

# సాయమందించడంలో అసోసియేషన్ ముందుంటుంది

### యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకం కృష్ణ

### భర్తను కోల్పోయిన రజితకు బియ్యం అందజేత



**యాచారం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రజితకు, వృద్ధాప్యంలో బాధ పడుతున్న పగిళ్ల లక్ష్మమ్మకు నందివనపర్తికి చెందిన జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అండగా నిలిచి చేయూతనిచ్చింది. యూత్ అసోసియేషన్ రజిత కు క్వింటాల్ బియ్యం, లక్ష్మమ్మకు 50 కిలోల బియ్యాన్ని యూత్ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు నూకం కృష్ణ మాట్లాడారు. చిన్నతనంలోనే భర్తను కోల్పోయిన రజిత కుటుంబానికి, వృద్ధురాలు లక్ష్మమ్మకు యూత్ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆపదలోనున్న పేద ప్రజలకు సాయం అందించడంలో యూత్ అసోసియేషన్ ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయకంటి విజయకుమార్, యూత్ సభ్యులు నూకం మహేందర్, గుండెమోని రాఘవేందర్, గుండెమోని శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు మొండిగౌరెల్లి రైతుల వినతి అందజేత



**యాచారం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** మేనత్త పేరున ఉన్న భూములపై తమను హక్కుదారులుగా చేయాలని పలువురు రైతులు ఆర్డీవో అనంత రెడ్డికి విన్నవించారు. మండల పరిధిలోని మొండిగౌరెల్లికి చెందిన మొగిలి పెంటారెడ్డి, మొగిలి జంగారెడ్డి, మొగిలి రామ్ రెడ్డి, మొగిలి మహిపాల్ రెడ్డి, మొగిలి వెంకట్రెడ్డి అనే రైతులు ఆర్డిఓకు వినతి అందజేశారు. తమ మేనత్త వారాల చంద్రమ్మ పేరుపై సర్వే నెం. 127/31 లో 3-03 గుంటల భూమి ఉందని వినతిలో తెలిపారు. రికార్డుల ప్రకారం 2017 వరకు తమ మేనత్త పేరున ఈ భూమి ఉందని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. కాగా 5 మంది రైతులమైన తమకు తెలియకుండానే ఈ విస్తీర్ణంలో మొగిలి సురేందర్రెడ్డి అనే వ్యక్తి ఒక్కడే పట్టా చేసుకున్నారని ఆర్డిఓకు విన్నవించారు. సదరు భూమిలో పైన పేర్కొన్న ఐదు మంది రైతులు హక్కుదారులని ఈ మేరకు రికార్డులను పరిశీలించి భూమిపై ఐదుగురికి హక్కు కల్పించాలని ఆర్డీవోను కోరారు.

## జూబ్లీహిల్స్ బోరబండలో బీజేపీ ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా...

### లంకాల దీపక్ రెడ్డి విజయం కోసం బీజేపీ నాయకుల పాదయాత్ర..



**బోయిన్ పల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి తో కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గం నాయకులు మాధవరం కాంతారావు, శ్రీకర్ రావు, ఏనగుల తిరుపతి, సత్యమూర్తి, భీమ్ రావు, శేఖర్, వరుణ్ రాజు ఓల్డ్ బోయినపల్లి నాయకులు భారీగా పాల్గొన్నారు. నాయకులు ఇంటింటి తిరుగుతూ ప్రజలతో భేటీ అయ్యి, నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి సాధిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీస్సులతో బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డిని ఘన విజయం సాధింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ప్రజల్లో ఉత్సాహం నింపుతూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# మహబూబ్ పాషా నరహరి వర్ధంతిని జయప్రదం చేయండి

**- సీపీఎం మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ**

**- ఈ నెల 26న ఇబ్రహీంపట్నంలో వర్ధంతి బహిరంగ సభ**

**- హాజరుకానున్న కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**



**యాచారం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి వర్ధంతిని జయప్రదం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి ఆలంపల్లి నరసింహ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆల్లంపల్లి జంగయ్య అధ్యక్షతన మండలం కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నరసింహ మాట్లాడారు. ఫార్మాసిటీ గ్రామాలలో నిషేధిత జాబితాలో ఉన్న పేర్లను తొలగించి ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే రైతు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తాలో ఈ నెల 26న కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 36వ వర్ధంతి బహిరంగ సభ జరగనుందని చెప్పారు. ఈ సభకు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని చెప్పారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందు నాయక్, దతుక పెద్దయ్య, కావలి జగన్, ముచర్ల లాజర్, కంబాలపల్లి విప్లవ్ కుమార్, పాల్గొనారు.

# గోరక్షకుడు హత్యకు ప్రయత్నించిన గుండాలను అరెస్ట్ చేయాలి

**- రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**



**సికింద్రాబాద్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ) :** ఘట్కేసర్ సమీపంలోని పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గోరక్షకుడు ప్రశాంత్ కుమార్ పై పశువుల స్మగ్లర్ ఇబ్రహీం దారుణంగా కాల్పులు జరపడం పట్ల బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై నిరసనగా లకిడికాపూల్‌లోని డీజీపీ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఎం.ఐ.ఎం.కు బానిసగా మారింది ఆవేదన వ్యక్తం చేశారు. గోరక్షకులపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండటం దానికి నిదర్శనంఅన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను అణచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇది ప్రజాస్వామ్యానికి అవమానం” అని తెలిపారు. హిందూ సమాజం, గోరక్షకుల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. తుపాకులు, తల్వార్లు, బాంబులతో భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా గోరక్షకులను ఎవ్వరూ బెదిరించలేరని రవి ప్రసాద్ గౌడ్ స్పష్టం చేశారు. గుండా గిరికి దిగిన ఎం.ఐ.ఎం. గుండాలను తక్షణం అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు . ఎం.ఐ.ఎం. పార్టీని రద్దు చేసినప్పుడు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణ ఏర్పడుతుంది అని తెలిపారు .ధర్నాలో బౌద్ధనగర్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్, దత్తు, ఆదర్శ్ కుమార్, జయంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రవేట్ స్కూల్ నిర్లక్ష్యం పట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి తీరని అన్యాయం

**- మెగా శ్రీ సాయి ప్రైవేటు పాఠశాలపై చర్యలేవి?**

**- విద్యార్థినికి జరిగిన ప్రమాదంపై స్పందించని ప్రైవేటు పాఠశాల యాజమాన్యం**

**- న్యాయం కోసం,సహాయం కోసం ఎదురుచూస్తున్న బాలిక కుటుంబం**



**తలకొండపల్లి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామానికి చెందిన మదిగట్ల పద్మ గోవర్ధన్ దంపతుల గారాల కూతురు ప్రసన్న సమీప గ్రామమైన వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నది. మాదాయిపల్లి గ్రామం నుండి వెల్జల్ గ్రామానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మాదాయిపల్లి నుండి ఎలాంటి వాహన సౌకర్యం లేనందున మాదాయిపల్లి నుండి వెల్జాల్ పాఠశాలకు సమయానికి తీసుకువెళ్లి తీసుకురావడానికి బులోరో వాహనాన్ని అ గ్రామ తల్లిదండ్రులు మాట్లాడుకున్నట్లు సమాచారం. గత 3సంవత్సరాల నుండి ఇదే వాహనంలో ప్రయాణం చేస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా ఇ నెల 16న సాయంత్రం వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న మాదాయిపల్లి విద్యార్థులు బులోరో వాహనంలో తిరుగు వెళ్లే దారిలో రోడ్డు సైడ్ నిలిపివేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ క్రమంలో వెల్జాల్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల మెగా శ్రీ సాయి విద్యాలయానికి సంబంధించిన బస్సు అతివేగంతో వచ్చి ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని వెనకాల నుండి ఢీకొట్టడంతో ఆ వాహనంలో ఉన్న మద్దిగట్ల ప్రసన్నకి చెయ్యి విరిగినట్లు గ్రామస్థులు వాపోతున్నారు. ఇలాంటి సంఘటన జరిగిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం,ఉన్నత అధికారులు స్పందించకపోవడంతో తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయాలంటూ మంగళవారం రోడ్డుపై బైటాయించి ధర్నా కూడా చేపట్టినట్లు బాలిక తల్లిదండ్రులు పేర్కొన్నారు. తమ ఆర్తనాదాలు ఈ ప్రైవేటు యాజమాన్యంకు,అధికారులకు ఎందుకు పట్టింపు లేదని రోదిస్తూన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం







**జూబ్లీహిల్స్,అక్టోబర్23(ప్రజాజ్యోతి) :** విదేశీ నేలపై తిరుమల వైభవాన్ని ప్రతిబింబిస్తూ, పోలాండ్ రాజధాని వార్సాలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం మరియు నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సహకారంతో, పోలాండ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్య మహోత్సవం జరిగిందన్నారు. టిటిడి ఏఈఓ శ్రీ మల్లయ్య పర్యవేక్షణలో టిటిడి అర్చక బృందం వేద ఆచారాలతో, శాస్త్రోక్తంగా శ్రీవారి కళ్యాణ కృతువును నిర్వహించిందన్నారు. వేద మంత్రోచ్చారణలు, సాంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాలు, పుష్ప అలంకరణలతో వేదిక మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయిందన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు పులకించిపోయారన్నారు. అర్చకులు తిరుమలలో జరిగే విధంగా కళ్యాణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. వేదిక మొత్తం "గోవిందా%ా% గోవిందా%ా%" నినాదాలతో మారుమోగింది. కళ్యాణ మహోత్సవంతో పాటు వేద పారాయణం, సాంప్రదాయ అలంకరణలతో ఈ వేడుక ఒక ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన పండుగ వాతావరణాన్ని సృష్టించిందన్నారు. ఈ పవిత్ర వేడుకలో తెలుగు, తమిళ, కన్నడ మరియు ఇతర భారతీయ రాష్ట్రాల భక్తులతో పాటు అనేక విదేశీ భక్తులు కూడా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారన్నారు. అనంతరం భక్తులకు టిటిడి లడ్డు ప్రసాదం మరియు కళ్యాణ ప్రసాదం పంపిణీ చేశారన్నారు. పోటా అధ్యక్షులు చంద్రభాను మాట్లాడుతూ, "పోలాండ్‌లో నివసిస్తున్న భక్తులకు తిరుమల వాతావరణాన్ని అందించడం మా అసోసియేషన్ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పండితులు, స్వచ్ఛంద సేవకులు, భక్తులందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు హరి చంద్ కాట్రగడ్డ మరియు చంద్రభాను ఆక్కల నాయకత్వంలో, వైస్ ప్రెసిడెంట్ సురేష్ పెరుమాళ్ళ, జనరల్ సెక్రటరీ శైలేందర్ గంగుల సమన్వయంతో ఈ మహోత్సవం ఘనవిజయాన్ని సాధించిందన్నారు. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన బాపిరాజు దుమంతరావు, కుప్పిలి రామకృష్ణ, సందీప్ శ్రీనాధుని, సుబ్బిరామిరెడ్డి బైరెడ్డి, సంజీవ్ కుమార్ గాదేపల్లి, కందుల రామ్మోహన్, కందుల తేజ, కందూరి శరత్ చంద్ర, ఆళ్ల పృద్వి, కాట్రగడ్డ విజయకుమార్, సంపత్ కుమార్ మద్దుల అలాగే షీ టీమ్ కోర్ కమిటీ సభ్యులు స్వాతి అక్కల, విశ్వశాంతి గాదేపల్లి, శ్రీదేవి మద్భువి, నిహారిక గుండ్రెడ్డి, లక్ష్మీ దుమంతరావు, ఆషా పెరుమాళ్ళ, అను శ్రీనాధుని, కందుల సరోజిని, అపూర్వ కొత్తూరి, కిరణ్మయి బాడినేడి వారి సమిష్టి కృషితో పోలాండ్‌లో తిరుమల వైభవం సజీవమైందన్నారు. యూరప్ ప్రధాన కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్ బాబు చలసాని సారధ్యంలో డాక్టర్ శ్రీకాంత్, సుమంత్ కొర్రపాటి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం విజయవంతంగా సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు.

# ఘనంగా టేల్స్ ఆఫ్ తెలంగాణ వేడుకలు

## -సాంస్కృతిక సమ్మేళనం కళలు, వంటకాలు, చేతివృత్తులు...




**సోమాజిగూడ,అక్టోబర్23(ప్రజాజ్యోతి) :** టేల్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో నగరంలో ఘనంగా నిర్వహిస్తున్న సంబరాలు నగరవాసులను విశేషంగా అలరిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మాల్ 16వ వార్షికోత్సవం నేపథ్యంలో తెలంగాణ సంప్రదాయ సంస్కృతి ప్రతిబింబించే విశిష్ట సాంస్కృతిక వేడుకగా ఈ సంబరాలు నిలుస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ కళలు, వంటకాలు, చేతివృత్తులు ఒకే వేదికపై సందడి చేస్తూ రాష్ట్ర వారసత్వానికి అద్భుతమైన సంపదగా నిలుస్తున్నాయి. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే విభిన్న సాంస్కృతిక అనుభవాలను సందర్శకులు ఆస్వాదిస్తున్నారు. ఈ వేడుకలో పేరిణి నాట్యం, తెలంగాణ డప్పు నృత్యం, గిరిజన నృత్యాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఆహారప్రియుల కోసం ఏర్పాటు చేసిన 'కల్లు జంక్షన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో నీరా, ఎల్లిపాయ కారం, ట్రూటేస్ట్స్, అలా జూబిలీలో.., వారధి ఫార్మ్స్ వంటి బ్రాండ్లు తెలంగాణ సంప్రదాయ రుచులను అందజేస్తాయి. అదనంగా సుధం, లేబుల్ రామా, ఎన్చాంటెడ్ టాయ్స్, చేర్యాల్ పెయింటింగ్స్ వంటి హ్యాండ్మేడ్ పాప్ అప్స్ రాష్ట్ర కళాకారుల ప్రతిభ, సృజనాత్మకతను పరిచయం చేశాయి. ఇక హ్యాండ్లూమ్ – క్రాఫ్ట్ పాప్–అప్స్ స్థానిక కళాకారులకు తమ సృజనాత్మక చేతి పనులను ప్రదర్శించే అద్భుత వేదికగా నిలిచాయి. కేవలం షాపింగ్ స్థలం మాత్రమే కాకుండా, ప్రజల కథలు, సంప్రదాయాలు, సంస్కృతులను సంబరంగా జరుపుకునే ప్రదేశమని ఈ వేడుక మరోసారి నిరూపించిందన్నారు.

# రాంగ్ రూట్‌లో ప్రయాణించిన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఎసిపి శంకర్ రాజ్

**బోయిన్ పల్లి, అక్టోబర్ 23.(ప్రజజ్యోతి):** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 149 సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీబీ శంకర్ రాజ్ లిమిట్స్‌లో నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ పి. జాన్ ఆధ్వర్యంలో, ఎస్ఐలు మారుతి, యుగంధర్, రెడ్డి నాయక్ తదితరులు పాల్గొని నిర్వహించారు. కోర్టుకు హాజరుపరిచి జరిమానాలు విధించడం జరిగింది.




# ప్రముఖ విద్యావేత్త కోమటిరెడ్డి మంజులరాణి మృతి

## -ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన పలువురు ప్రముఖులు



**హైదరాబాద్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ విద్యావేత్త, జాతీయ పర్యావరణ మండలి సలహాదారులు, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ లయన్ డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సతీమణి, ప్రముఖ లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ మంజులరెడ్డి 58 హఠాత్ మరణం చెందారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న మంజుల రాణి నాలుగు రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. పర్యావరణ పరిరక్షణ సదస్సు సందర్భంగా అమెరికాలో గ్రీన్ మెంబర్ అవార్డు స్వీకరించడానికి వెళ్లిన గోపాల్ రెడ్డికి కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా నగరానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు అంగీకారంతో మంజుల రాణి నేత్రాలు దానం చేశారు. మంజుల రాణి మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు, తెలంగాణ ఉన్నత మండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొ. ఇటికాల పురుషోత్తం, అమెరికాకు చెందిన అమీర్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త ఎస్. మధుసూదన్, సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్, ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, జి. వేణుగోపాల్, బి. సూర్య, వివిధ సాంస్కృతిక, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు మంజులరాణి ఆత్మ శాంతించాలని ప్రార్థించారు.

చిన్నతోకట్ట శివాలయంలో కార్తీక శోభ..

## భక్తిశ్రద్ధలతో అఖండ ఆకాశ దీప మహోత్సవం.



**బోయిన్ పల్లి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట సంజీవయ్యనగర్‌లోని శ్రీ దేవి పోచమ్మ%–%శివలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం కార్తీకమాసం పురస్కరించుకొని భక్తిపరమైన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శివాభిషేకం, అఖండ ఆకాశ దీప మహోత్సవం కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ, "కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు శివాభిషేకం, మహా మృత్యుంజయ హోమం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, శివునికి అన్నపూజ, పార్వతీ పరమేశ్వరుల పల్లకీసేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషాచార్యులు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ ఎమ్మార్వోగా ఉద్యోగం సాధించిన ప్రశాంత్ రెడ్డి

### -సన్మానించిన డిఎంహెచ్వో ఏవో మహమ్మద్ షఫీద్దీన్



**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సాయి ప్రశాంత్ రెడ్డి ఇటీవలే గ్రూప్ 2 లో డిప్యూటీ తహసిల్దారుగా ఉద్యోగం సంపాదించిన సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీద్దీన్ సూపరిడేటెడ్ ఈశ్వర్ గురువారం సాయి ప్రశాంత్ రెడ్డిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ షఫీద్దీన్ మాట్లాడుతూ... సాయి ప్రశాంత్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అయ్యప్పస్వామి మాలధారణ సన్మార్గంలో నడిపిస్తుంది

### శ్రీనామాలగూడ హనుమాన్ టెంపుల్ లో స్వాముల రథాన్ని ప్రారంభించిన తలసాని





**సికింద్రాబాద్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** అయ్యప్పస్వామి మాలధారణ ద్వారా భక్తులను సన్మార్గంలో నడిపించే ఆధ్యాత్మిక శక్తి ఉందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సికింద్రాబాద్ నామాలగుండు లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అశోక్ గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్పయాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాముల దళాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డి. చందర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ పద్మారావునగర్ ఇన్‌ఛార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ ఈవో శ్రీనివాస్, నాయకులు బన్సీలాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ రాజు, బాలరాజ్ యాదవ్, శైలేందర్, మహేందర్ గౌడ్, మిట్టపల్లి బాబూరావు, సురేష్, సుధాకర్, శ్రీనివాస్, సాగర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతి పొడవైన భారత్ మహా ఎలక్ట్రిక్ వాహనాల ర్యాలీ

### -ఈవి లకు అపారమైన గౌరవాన్ని సంపాదించింది శ్రీనివాస్ కుమార్






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలోనే అతి పొడవైన ఈవి ర్యాలీ అయిన ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్ అసోసియేషన్స్ యొక్క భారత్ మహా ఎలక్ట్రిక్ వెహికల్స్ ర్యాలీ గురువారం హైదరాబాద్ చేరుకుంది, 45 రోజుల్లో భారతదేశం అంతటా 10,000 కి.మీ ప్రయాణించిన తర్వాత ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ర్యాలీ ఇప్పుడు మరో 15,000 కి.మీ ప్రయాణించి 55 రోజుల తర్వాత న్యూఢిల్లీలో ముగుస్తుంది. హైటెక్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కుమార్ యెర్రపోతు ఇలా అన్నారు:భవిష్యత్తు విద్యుత్తుతో నిండి ఉంది. భారత్ మహా ఈవి ర్యాలీ కేవలం ఒక డ్రైవ్ కాదు ఇది భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన ఎలక్ట్రిక్ మొబిలిటీ ఉద్యమం. ఈవి లు నమ్మదగినవి, సమర్థవంతమైనవి భారతదేశంలోని విభిన్న భూభాగాలకు సిద్ధంగా ఉన్నాయని మా ప్రయాణం నిరూపించింది. భారత్ మహా ఈవి ర్యాలీ అనేది భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో 100 రోజుల, 21,000 కిలోమీటర్ల యాత్ర, ఇది భారతదేశం యొక్క క్లీన్ మొబిలిటీ విప్లవాన్ని నడిపించే లక్ష్యంతో ఉంది. ఇది పౌరులు, పరిశ్రమ నాయకులు మరియు విధాన రూపకర్తలను ఏకం చేస్తుంది, ఇది దేశం యొక్క పరిశుభ్రమైన మరియు స్థిరమైన రవాణా వైపు పరివర్తనను వేగవంతం చేసే భాగస్వామ్య లక్ష్యంతో ఉంటుంది. శ్రీనివాస్ కుమార్ ర్యాలీలోని రెండు ఈవి లు కొండ ప్రాంతాలు, చిత్తడి నేలలు, వరద జలాలు మరియు ఎడారులలో దోషరహితంగా పనిచేశాయని పంచుకున్నారు. ఈవి నడపడం అంటే ఒక బిడ్డను జాగ్రత్తగా చూసుకోవడం లాంటిది – మృదువైనది, నిశ్శబ్దమైనది మరియు సురక్షితమైనది. క్లచ్ లేదు, గేర్ లేదు, శబ్దం లేదు మరియు కాలుష్యం లేదు. ఆరుగురు డ్రైవర్లలో ఎవరికీ గతంలో ఈవి అనుభవం లేదు, అయినప్పటికీ వారు వెంటనే దానికి అనుగుణంగా మారారు, ఎలక్ట్రిక్ వాహనాలు ఎంత సులభం మరియు వినియోగదారు-స్నేహపూర్వకమైనవో నిరూపించారు."ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, గోవా, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల గుండా ఇప్పటికే ప్రయాణించిన ఈ ర్యాలీ – 50 కి.మీ. లకు పైగా – దాదాపు ?25 లక్షల బడ్జెట్‌తో చేపట్టబడిందని ఆయన అన్నారు. ఈవి లు అత్యుత్తమ ఉత్పత్తులు. 10,000 కి.మీ.లో మాకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. స్మార్ట్‌ఫోన్‌ల మాదిరిగానే, ఈవి లు చాలా మంది అన్వేషించని శక్తివంతమైన లక్షణాలను కలిగి ఉన్నాయి – మీరు ఒకసారి అన్వేషించిన తర్వాత, మీరు రైడ్‌తో ప్రేమలో పడతారు. రోడ్డు నుండి కీలక పాఠాలను పంచుకుంటూ శ్రీ శ్రీనివాస్ నొక్కిచెప్పారు. సెప్టెంబర్ 9, 2025న కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఫ్లాగ్ చేసిన ఇందులో కోటి మొక్కలను నాటడం కూడా ఉంది, ఇది స్వచ్ఛమైన శక్తి మరియు వాతావరణ చర్య పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను సూచిస్తుంది. కలిసి, భారతదేశాన్ని విద్యుత్, స్థిరమైన మరియు సమ్మిళిత భవిష్యత్తు వైపు నడిపిద్దాం."

## భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

**సికింద్రాబాద్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి ):** కార్తీక మాసం పర్వదినాల సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక సికింద్రాబాద్ నుండి బయలుదేరి చార్మినార్ వద్ద ఉన్న శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తి భావంతో జరిగిన ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. పెద్ద ఎత్తున భక్తులు కార్తీక దీపాలు వెలిగిస్తూ, అమ్మవారి దర్శనం కోసం క్యూల్లో నిలబడి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ నెలలో అమ్మవారిని దర్శించుకోవడం మహా పుణ్యఫలదాయకమని తెలిపారు. నగర ప్రజలకు సుఖసంతోషాలు, అభివృద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పోలీసులు, దేవస్థానం సిబ్బంది భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## నంద్యాల జిల్లాకు చేరుకున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

### - స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన విష్ణు యాదవ్

**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమలై అయ్యప్ప సన్నిధి వరకు శ్రీనివాసు గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర గురువారం నంద్యాల జిల్లా గుడిపాడు గ్రామానికి చేరుకున్నారు. అయ్యప్ప స్వాములకు పామేన గ్రామానికి చెందిన విష్ణు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా తోటి స్వాములతో పాదయాత్ర చేస్తున్న విష్ణు యాదవ్ బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఇలాంటి మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని దీక్ష పనులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురుస్వామి మురళి గౌడ్ స్వామి పామిన గ్రామానికి చెందిన విష్ణు స్వామి శ్రీకాంత్ స్వామి శ్రీనివాస్ స్వామి చంద్రకాంత్ స్వామి ఊరెళ్ళ రాంప్రసాద్ స్వామి నస్కల్ వెంకటేష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# 27 మద్యం షాపులకు.. 1,410 దరఖాస్తులు

### - ముగిసిన మద్యం టెండర్ల ప్రక్రియ

### - ఈనెల 27న లక్కీడ్రా, మద్యం దుకాణాల కేటాయింపు

**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** కొత్త మద్యం షాపుల లైసెన్స్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసింది. చేవెళ్ల ఎక్సైజ్ డివిజన్ పరిధిలో మొత్తం 27 మద్యం షాపులు ఉండగా ఇప్పటి వరకు 1410 దరఖాస్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల ద్వారా రూ. 42. 30 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఈ నెల 27న శంషాబాద్ లోని మల్లికా గార్డన్లో వైన్ షాపులకు డ్రా నిర్వహించనున్నారు. గత వారం బీసీ బంద్, కొన్ని బ్యాంకులకు సెలవులు ఉండటంతో దరఖాస్తు చేసుకోలేకపోయామని పలువురు విజ్ఞప్తి చేయడంతో, ఎక్సైజ్ శాఖ గడువును మరో రెండు రోజులు పొడిగించింది. వాస్తవానికి ఈ గడువు రెండు రోజుల క్రితమే ముగిసి ఉండగా అభ్యర్థుల సౌకర్యం కోసం అక్టోబర్ 23 వరకు పొడిగించారు. చివరి రోజు దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు. ఆన్లైన్తో పాటు, నిర్దేశిత కౌంటర్లలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సారి మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగియడంతో ఈనెల 27న లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలను కేటాయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. శంషాబాద్ లోని మల్లికా గార్డన్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో, పూర్తి వీడియా రికార్డింగ్తో లక్కీ లాటరీ తీయనున్నారు.

**27 మద్యం షాపులకు.. 1,410 దరఖాస్తులు**



చేవెళ్ల ఎక్సైజ్ డివిజన్ పరిధిలో మొత్తం 27 మద్యం షాపులకు ఇప్పటి వరకు 1,410 దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి రూ. 42. 30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈనెల 22వ తేది వరకు 1,288 దరఖాస్తులు రాగా చివరి రోజు గురువారం 122 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల్లో చేవెళ్ల మున్సిపాలిటీలోని 4 మద్యం దుకాణాలకు 152 దరఖాస్తులు రాగా మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఆరు మద్యం షాపులకు 361 దరఖాస్తులు వచ్చాయి. అలాగే శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆరు మద్యం షాపులకు 305 దరఖాస్తులు రాగా షాబాద్ లోని రెండు షాపులకు 55 దరఖాస్తులు వచ్చాయి. అలాగే మొకిల పరిధిలోని మూడు మద్యం షాపులకు 227 దరఖాస్తులు వచ్చాయి. ఖానాపూర్ మద్యం షాపుకు 33, ఎనికెపల్లి షాపుకు 91, హైతాబాద్ షాపుకు 79,నాగరగూడ షాపుకు 31, సర్దార్నగర్ షాపుకు 35 దరఖాస్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా మొయినాబాద్ మున్సిపాలిటీలో దరఖాస్తులు వెల్లువెత్తాయి.

# కంటోన్మెంట్ బోర్డ్ కొత్త సీఈఓ అరవింద్ త్రివేది

### మర్యాదపూర్వకంగా కలిసిన నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద



**సికింద్రాబాద్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన అరవింద్ త్రివేది ని మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బాన ుక నర్మద మల్లికార్జున్ . ఈ సందర్భంగా బానుక నర్మద సీఈఓతో ప్రత్యేక సమావేశం నిర్వహి ంచి కంటోన్మెంట్ పరిధిలోని రోడ్ల దుస్థితి, డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై వివరించారు. వీటి పై సానుకూలంగా స్పందించిన సీఈఓ అరవింద్ త్రివేది , ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, వీలైనంత త్వరగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# చీఫ్ సెక్రటరీతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ , అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ):** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలంగాణ సెక్రటేరియట్‌లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టీపీటీ ఛార్జీల విడుదల విషయం, అదేవిధంగా రక్షణ శాఖకు సంబంధించిన భూముల “ఎక్చేంజ్ ఆఫ్ ల్యాండ్స్” అంశాలపై చీఫ్ సెక్రటరీతో విశదంగా చర్చించారు. తదుపరి చర్యల పై స్పందించిన చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు , త్వరలోనే కంటోన్మెంట్ బోర్డ్ టీపీటీ ఛార్జీలు విడుదల చేస్తామని, ఎక్చేంజ్ ఆఫ్ ల్యాండ్స్ విషయంలో కూడా నియోజకవర్గ ప్రజలకు త్వరలో శుభవార్త అందజేస్తామని ఎమ్మెల్యే శ్రీగణేష్ కి హామీ ఇచ్చారు అని తెలిపారు.



# అన్నానగర్ లో రూ. 8 లక్షల వ్యయంతో నాలా మరమ్మతులు

### పనులను త్వరగా పూర్తి చేయండి అధికారులకు ఆదేశాలు కార్పొరేటర్ సామల హేమ



**సికింద్రాబాద్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** సీతాఫలమండి డివిజన్ అన్నానగర్‌లోని చిన్న నాలా మరమ్మత్తు పనులను కార్పొరేటర్ సామల హేమ గురువారం పరిశీలించారు. నాలా పరివాహక ప్రాంతంలో ఇళ్లు దగ్గరగా ఉండటంతో స్థానికులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఆమె, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చిన్న నాలా మరమ్మత్తు పనులను 8 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద నాలా ప్రహరీ గోడపై పెచ్చులు ఊడిపోతున్నాయని హేమ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టేలా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి. హెచ్. ఎం. సి. ఏఈ కౌశిక్, నాయకులు లక్ష్మి, థామస్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడు

### -పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

### -దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు

**తాండూరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయుడు విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ కీచక ఉపాధ్యాయుడిని పట్టుకున్న స్థానికులు దేహ శుద్ధి కరణ్ కోట్ పోలీసులకు అప్పగించిన ఘటన గురువారం రోజు వెలుగులోకి వచ్చింది. ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాఘవేందర్ రెడ్డి అనే కీచక ఉపాధ్యాయుడు తన వృత్తిని మర్చిపోయి అదే పాఠశాలలో విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు స్థానికులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిని నిలదీశారు. ఇది గమనించిన స్థానిక ప్రధానోపాధ్యాయురాలు కరణ్ కోట్ పోలీసులకు సమాచారం అందించినట్లు కరణ్ కోట్ ఇన్చార్జి ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడించారు. వివరాలు సేకరించిన ఎస్సై విద్యార్థి తల్లిదండ్రుల ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన తహశీల్దార్ ఎంఈఓ ఎంపీఓ

**బషీరాబాద్ అక్టోబర్ 23 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను గురువారం రోజు మండల తహశీల్దార్ షాహిద్ బేగం, విద్యాధికారి డి రాములు, ఎంపీఓ విజయ్ కుమార్, సందర్శించి పాఠశాలలో మెనూ ప్రకారం గా మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదని, విద్యార్థులకు అడిగి తెలుసుకోవడం జరిగింది, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి మంచిగా చదువుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ జన్మదిన వేడుకలు



**పరిగి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం పట్టణ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తహేర్ అలీ ముకుంద అశోక్ కుమార్ ను పులమాలలతో సత్కరించారు. ముకుంద అశోక్ కుమార్ కేక్ కట్ చేసిన అనంతరం అతనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి మున్సిపల్ కు తొలి చైర్మన్ గా ముకుంద అశోక్ కుమార్ పట్టణ ప్రజలకు విశిష్ట సేవలు అందజేశారని కొనియాడారు. కౌన్సిల్ లోని ప్రతి సభ్యునితో సమన్వయంతో పట్టణ అభివృద్ధి కి కృషి చేశారని, ప్రతి వార్డులో ప్రతి కాలనీలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించారని తెలిపారు. అదేవిధంగా మాజీ చైర్మన్ ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో రాజకీయంగా ఎదగాలని కోరుతున్నట్లు మీర్ తాహేర్ అలీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నయ్యామ్, మస్రత్, ఇస్మాయిల్, ఎర్రగడ్డ పల్లి గౌస్, అల్తాఫ్, శ్రీకాంత్, మునీర్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

**-రూ1లక్ష20వేల దోపిడీ!**



**తాండూరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ సమీపం ఎన్టీఆర్ కాలనీలోని ఓ ఇంటో దొంగలు పడ్డారు. ఎన్ టి ఆర్ కాలనీకి చెందిన రషీక్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల పాటు ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి ఇట్లో దాచిపెట్టిన రూ 1,లక్ష 20 వేల రూపాయల నగదును దోచుకెల్లినట్లు కుటుంబసభ్యులు చెప్పారు. జరిగిన విషయాన్ని బాధి తుడు రఫిక్ తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**సికింద్రాబాద్, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి ) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 5వ వార్డు కాకాగూడ కిందిబస్తీ లో అశోక్ ఇంటి పై దీపావళి పండుగ సందర్బం లో బాణాసంచా పడడంతో పెద్ద ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇల్లు, ఇంట్లోని సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అదృష్టవశాత్తూ కుటుంబ సభ్యులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. విషయం తెలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం అశోక్ ఇంటి కి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలగిరి తహసీల్దార్ తో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రభుత్వం తరపున ప్రత్యేక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తాను వ్యక్తిగతంగా కూడా అశోక్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, మురళీ ముదిరాజ్, విష్ణు తదితరులు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని

# ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### - కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన



**కొడంగల్ అక్టోబర్ 23 ప్రజా జ్యోతి న్యూస్ :** విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేడీపి జేఏసీ కన్వీనర్ లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్ లు అన్నారు, గురువారం కోడంగల్ లోని శ్రీ మహా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆవరణలో కే డి పి జేఏసి ఆధ్వర్యంలో అర్ధ నగ్న నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ లో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు నిర్ణయంతో ఈ ప్రాంత ప్రజలు మనోవేదనకు గురవుతున్నా రన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పాయిపల్లి లో మెడికల్ కళాశాల, పాత కోడంగల్ లో సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పి అప్పాయి పల్లిలో రైతుల నుండి భూములు తీసుకొని పరిహారం అందించిన తర్వాత ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరేందికాదన్నారు, అనేక ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు విద్య, వైద్యానికి దూరంగా ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంతం నుండి కావడంతో విద్య, వైద్యం మెరుగుపడతాయని ఆశించిన ఫలితం లేకుండా పోతున్నాయన్నారు, కొడంగల్ ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల ఏర్పాటుతోనైనా కొంతమేర అభివృద్ధి వైపు అడుగులు వేస్తాదనుకుంటే ఇచ్చినట్టు ఇచ్చి వెనక్కి తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఏర్పాటుచేసి ఈ ప్రాంతం పట్ల తన ప్రేమను చాటుకోవాలన్నారు, కోడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరిగితేనే ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు, కే డి పి జేఏసీ ఆధ్వర్యంలో 15 రోజులుగా నిరసనలు తెలియజేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎడ్యుకేషన్ హబ్ తోనే సాధ్యమవుతుందన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్ణయని ప్రజలకు చెప్పాలన్నారు, ఈ కార్యక్రమంలో బుస్స చంద్రయ్య. బీమ రాజు. వెంకట్ రామ్ రెడ్డి. మాసని వెంకటయ్య. సూర్యనాయక్. చెవిటిశ్రీనివాస్. పవన్ లాహెూటి. ప్రవీణ్. గోపాల్. ఈశ్వర్. నాగు. శ్యాంసుందర్. మదన్మోహన్. షాకీర్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### కేసారం రైతు వేదికలో

# హార్టికల్చర్ అవగాహన సదస్సు




### రైతుల ఆదాయానికి కొత్త దారులు చూపిన సత్తార్

### మండల హార్టికల్చర్ అధికారి అక్షిత రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ

**మోమిన్ పేట్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)** ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామ రైతు వేదికలో రైతులతో విశాల స్థాయి హార్టికల్చర్ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీ సత్తార్ ప్రధాన వక్తగా హాజరై, రైతులకు ఉద్యాన రంగంలో ఉన్న అవకాశాలు, ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, పట్టు పరిశ్రమ ప్రాధాన్యత వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. సత్తార్ మాట్లాడుతూ "వ్యవసాయ రంగంలో హార్టికల్చర్ అనేది రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శక్తివంతమైన సాధనం. ఒక ఎకరా పొలంలో కేవలం పంటలు కాకుండా పండ్లు, కూరగాయలు, పూలు, ఔషధ మొక్కలు, తేనె ఉత్పత్తి వంటి విభాగాలను అనుసంధానిస్తే రైతు ఆదాయం మూడింతలు పెరగవచ్చు" అని పేర్కొన్నారు. పండ్ల తోటలలో మామిడి, జామ, బత్తాయి, సీతాఫలం, గువ్వ, ద్రాక్ష వంటి పంటలు వాతావరణానికి అనుగుణంగా సాగు చేయాలి. కూరగాయల సాగులో టమోటా, మిర్చి, వంకాయ, దోసకాయ, బెండకాయ, గోంగూర పంటలను డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో సాగు చేస్తే నీటి వినియోగం తగ్గి ఉత్పత్తి పెరుగుతుంది. పుష్ప సాగులో జాస్మిన్, మర్రి, గులాబీ, గ్లాడియోలస్, చామంతి వంటి పూలకు మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉందని చెప్పారు. తేనెటీగల పెంపకం ద్వారా సహజ పరాగసంపర్కం జరుగుతుంది, పంట దిగుబడి పెరుగుతుంది మరియు అదనంగా తేనె అమ్మకం ద్వారా లాభాలు వస్తాయి. రైతులకు ప్రభుత్వ పథకాలపై వివరించి "హార్టికల్చర్ శాఖ ద్వారా రైతులకు ఉచిత మొక్కలు, నాణ్యమైన నాట్లు, నీటి తాగునీరు మరియు డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయి. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ఆర్థిక స్థితి మారిపోతుంది" అని తెలిపారు.

**పట్టు పరిశ్రమ పై మాట్లాడుతూ**

"తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం ఇచ్చే రంగం ఇది. పట్టు పురుగుల పెంపకం ద్వారా పట్టు గుడ్లు, దారాలు ఉత్పత్తి చేయడం రైతులకు అదనపు ఉపాధిని కల్పిస్తుంది. ఈ రంగంలో ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలు, సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయి" అని వివరించారు.

సత్తార్ ఆధునిక వ్యవసాయ సాంకేతికతల ప్రాముఖ్యతను కూడా వివరించారుంమల్చింగ్ షీట్స్ ఉపయోగించడం ద్వారా కలుపు మొక్కలు నియంత్రణలో ఉంటాయని, నేల తేమ కాపాడబడుతుందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియెంట్ మేనేజ్‌మెంట్ మరియు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా పంటలు రసాయనాలకు బదులు సహజ పద్ధతుల్లో రక్షణ పొందుతాయని వివరించారు. మార్కెటింగ్ సదుపాయాల కోసం కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రైతు సమూహాలు ) ఏర్పాటుపై రైతులు ముందుకు రావాలని సూచించారు. ంమండల హార్టికల్చర్ అధికారి అక్షిత రెడ్డి మాట్లాడుతూ... అంతిమంగా "రైతు కష్టపడితేనే దేశం ముందుకు సాగుతుంది. కానీ కష్టానికి సాంకేతికత జోడిస్తేనే ఫలితం పదింతలు పెరుగుతుంది. హార్టికల్చర్ రంగం రైతు జీవితాన్ని మార్చగల శక్తివంతమైన మార్గం. ప్రతి రైతు ఈ రంగంలో భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ అధికారులు అక్షిత రెడ్డి, వ్యవసాయ విభాగ సిబ్బంది ఏ ఈ ఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి రవి , మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులు సత్తార్ మార్గదర్శకాలను ఎంతో ప్రేరణాత్మకంగా స్వీకరించారు. హార్టికల్చర్ రంగం రైతు భవిష్యత్తుకు కొత్త వెలుగు – కేసారం అవగాహన సదస్సు రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది అని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.